సన్నవిల్లిలో రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సన్నవిల్లిలో ఉపాధి హామీ చట్టం నిధులు రూ.13.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డుల నిర్మాణం పనులను శుక్రవారం ప్రారంభించారు. నిర్మాణం పనులను సర్పంచ్ చిక్కం పెద జంగమయ్య(పెదబాబు) పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో రోడ్లు నిర్మించాలని సూచించారు. దశలవారీగా గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను చేపట్టి గ్రామాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ పెదబాబు తెలిపారు.

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ పెదబాబు

చలి పంజా

- ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- అవస్థ పడుతున్న వృద్ధులు,చిన్నారులు
- ప్రమాదాలకూ ఆస్కారం

శీతాకాలం వచ్చిందంటే చాలు.. మంచు తెరలు జాలువారుతాయి.. రోజు ఘడియలు అంతలోనే గడిచి పోతాయి.. అసలు సమయమే తెలియనివ్వదు.. ప్రకృతి ముసుగేసి ఆహ్లాదం పంచుతుంది.. ఇది ఒకవైపు ఆనందమే.. మరోవైపు పరికిస్తే.. ఎంతో అనర్థం.. చలి నుంచి ఉపశమనం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయిస్తాం. కానీ, ఏమాత్రం ఏమరుపాటు వహించినా ప్రమాదాలకు ఆస్కారంగా మారుతోంది. .

ప్రజాశక్తి - రాజోలు

కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరగడంతో చిన్నారులు, పెద్దలు చలికి గజగజ వణుకుతున్నారు. జనం 8గంటల వరకు కూడా బయటకు రావడానికి భయపడుతున్నారు. సాయంత్రం 5గంటల నుంచే చలి తీవ్రత ఎక్కువ అవటంతో ఇళ్ల నుంచి జనాలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఎన్న డూ లేనివి ధంగా గత నెల నుంచే చలి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఇప్పుడే ఇలా ఉంటే జనవరిలో ఎలా ఉంటుందోనని చిన్నారుల తల్లిదండ్రులు, వృద్ధులు హడలెత్తిపో తున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో రైతులు వ్యవసాయ పనులను సరిగా చేసుకోలే కపోతున్నారు. ఉదయాన్నే లేచి పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు సైతం చలికి వణుకుతు భయపడి పాఠశాలు పోము అని మారం చేస్తున్నారు. చలి తీవ్రత ఇంకా పెరిగే అవకాశా లున్నాయి.

వృద్ధులు, చిన్నపిల్లలపై ప్రభావం

రోజు రోజు చలితీవ్రత పెరగడంతో వృద్ధులు, చిన్నపిల్లలు, విద్యార్థులపై ప్రభావం చూపే అవకాశ ముందని డాక్టర్లు చెబుతున్నారు. చర్మం గట్టి పడి పగుళ్ల పడటం, సోరియాసిస్, అలర్జీ, చర్మం ఎర్రబడటం, దురదలు 9రకాల వ్యాధులు సోకే అవకా శం ఉందని వైద్యులు చెబుతున్నారు. అలాగే చలికాలంలో దోమలు ఎక్కువై విషజ్వరాలు సోకే అవకాశం ఉంటుందంటున్నారు. ఆస్తమా వ్యాధితో బాధప తున్న వారికైతే శ్వాసకు సంబంధించిన వ్యాధులతో వారు ఇబ్బందులు పడే అవకా శం ఎక్కువే నని వైద్యులు అంటున్నారు.

జాగ్రత్తలు పాటించాలి

శీతాకాలంలో జాగ్రత్తగా ఉండాలి. చలి నుంచి శరీరాన్ని రక్షించుకోవాలి. ఈ కాలంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే సి విటమిన్ కలిగిన పదార్థాలు, సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవాలి. గోరువెచ్చని నీటిని తీసుకుంటే మంచిది. కోవిడ్ బారినపడిన వారు, శ్వాసకోశ, గుండె సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఉదయం లేదా సాయంత్రం అరగంట పాటు వ్యాయామం చేయాలి. చిన్నారులు, వృద్ధులపై చలి తీవ్రత అధికంగా ఉంటుంది. వీటిని తట్టుకో వాలంటే ఉన్ని దుస్తులు ధరించాలి.

-డాక్టర్ రమేష్ బాబు, వైద్యులు,మలికిపురం

అగ్గితో చెలగాటమొద్దు

పట్టణాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. రోజంతా పంట పొలాల్లో పనిచేసిన రైతులపై చలి ప్రభావం అధికంగా ఉంటుంది. దీనితో చేలు, ఇళ్ల పరిసరాల్లో సాయంత్రం పూట ఎండుగడ్డి, కట్టెలతో చలి మంటలు వేసుకుంటారు. వెచ్చదనం ఆస్వాదిస్తూ కనీస జాగ్రత్తలను మరిచిపోతుంటారు. మన వెంట చిన్న పిల్లలనూ ఒడిలో పెట్టుకొని చలి కాగుతుంటాం. ఒక్కోసారి చలి గాలులు దట్టంగా వీచినప్పుడు మంటలు కూడా దట్టంగా వ్యాపిస్తాయి. దీంతో ఆ మంటల చుట్టూ ఉన్న వారు ఒకేసారి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుంది. కాటన్ దుస్తులకు మంటలు త్వరగా వ్యాపిస్తాయి. పైగా గాలిలో నిప్పు రవ్వలు ఎగిసిపడి సమీపంలోని గడ్డి వాములు అంటుకోవచ్చు. అందుకే చలి మంటకు దూరంలో ఉండటమే మంచిది.

వాహన ప్రమాదాలు జరుగొచ్చు

రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం అత్యంత ప్రమాదకరం. ఒక్కోసారి ఆ నిర్లక్ష్యం మన నిండు ప్రాణాలను కూడా హరిస్తుంది. వెనుక నుంచి గానీ, ఎదురుగా వచ్చే వాహనాలు కానీ గమనించక ఢీకొనే అవకాశం ఉంటుంది. వాహనాలకు వెనుక, ముందు రేడియం స్టిక్కర్లు అంటించుకోవాలి. మంచు తెరలు కమ్ముకోవడంతో వాహనాలు కనిపించవు. తక్కువ వెలుతురులోనూ స్పష్టంగా రంగులు వెదజల్లే స్టిక్కర్లు లభిస్తాయి. వాహనానికి ఫాగ్ ల్యాంప్స్ ఏర్పాటు చేసుకోవాలి. పసుపు వర్ణంతో వెలిగే ఈ లైట్లు చలికాలంలో ఉపయోగకరం. మంచు తెరలను ప్రసరించి వెలుతురు కనిపిస్తుంది.

రాత్రి, ఉదయం పూట ప్రయాణాలను తగ్గించుకుంటే మంచిది.

పొగమంచు ప్రమాదకరం

చలికాలంలో ఉదయం, సాయంత్రం వచ్చే పొగమంచు అత్యంత ప్రమాదకరం. మంచుతో కూడిన దుమ్ము ముక్కు ద్వారాల్లోకి ప్రవేశిస్తుంది. ఇది చాలా దుష్ప్రభావం కలిగిస్తుంది. ఈ గాలిని పీల్చడం వల్ల గొంతు మంట, ముక్కు దిబ్బడ, గొంతులో ఎర్రని పూతతోపాటు ఒక్కోసారి శ్వాస ఆడకపోవచ్చు. ఈ కాలంలో గుండెజబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ. చలి తీవ్రతకు గురికాకుండా పిల్లలు, వృద్ధులను కాపాడుకోవాలి.

-శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా!

- శీతాకాలంలో చర్మం పొడి బారిపోతుంటుంది. మాయిశ్చరైజర్లు తప్పనిసరిగా వినియోగించాలి.
- చలికాలంలో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. తగిన మోతాదులో మంచినీళ్లు తీసుకోవాలి.
- చల్లని పదార్థాలకు దూరంగా ఉండాలి.
- వేడి ఆహారం తీసుకోవాలి. నిల్వ ఆహారం తగ్గించాలి.
- గోంగూర, వంకాయ, కొబ్బరికాయ పడినవారు ఈ కాలంలో తినడం తగ్గించాలి.
- ఎండు చేపలు తినడం మానేయాలి. దీనిలో అధికంగా ఉండే ఉప్పు ఇబ్బందికరంగా మారుతుంది.
- దుమ్ము, ధూళి ఉండే ప్రాంతాలకు దూరం ఉండాలి.
- ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్ ఏడాదికి ఒకసారి, న్యూమోనియా వ్యాక్సిన్ ఐదేళ్లకు ఒకసారి వైద్యుల సూచనలతో వేసుకుంటే మంచిది. ఇండోర్ వ్యాయామం, జిమ్ చేసే విధంగా ప్లాన్ చేసుకోవాలి. వృద్ధులు, పిల్లలు చలిలో తిరగకూడదు

'స్పోర్ట్స్ మీట్' నిర్వహణకు సన్నాహాలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాస్థాయిలో స్పోర్ట్స్ మీట్ పోటీలు మొదటి దశలో విద్యార్థిని, విద్యార్థులకు, రెండవ దశలో వివిధ శాఖల ఉద్యోగులతో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శుక్ర వారం జిల్లాస్థాయి స్పో ర్ట్స్ మీట్ పోటీల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా క్రీడా ప్రాధి కార సంస్థ ముఖ్య శిక్షకులు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ కోనసీమ కార్యదర్శుల కార్యవర్గ సభ్యులు జిల్లా వ్యాయా మ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులుతో సమావేశం నిర్వహించారు. తొలుతగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ పోటీలు నిర్వహించాలని సూచించారు. 4, 5, 6 తరగతుల వారిని మొదటి కెటగిరీగా గుర్తించి మండల స్థాయిలో ఫైనల్స్ పూర్తి చేసి ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు మెడల్స్, ప్రశంసాపత్రాలు బహుకరించాలన్నారు. అదేవిధంగా రెండో కేటగిరీలో 7, 8, 9 తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా పోటీలు డివిజన్ స్థాయిలో నిర్వహించి విజేతలను జిల్లా స్థాయిలో పోటీలకు పంపాలన్నారు. జిల్లాస్థాయి లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మెడల్స్ ప్రశంసా పత్రాలు బహు కరించాలన్నారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలలో క్రీడా ప్రాంగణాలను ఎంపిక చేసి వాటి స్థితిగతులు క్రీడా వసతులు కల్పన కు అంచనాలు రూపొందించాలన్నారు. ఆయా పనులను జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా క్రీడా పోటీలకు అవసరమైన క్రీడా సామాగ్రి కిట్లు, క్రీడాకారులకు డ్రెస్, బూట్లు, క్రీడాకారులకు అల్పాహారం భోజన వస తులు కల్పన, మెడల్స్ ప్రశంసా పత్రాలు బహు మతులకు అయ్యే ఖర్చులను అంచనాల రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, త్రోబాల్, కోకో, బాస్కెట్‌బాల్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహిస్తారన్నారు. ఒక్కొక్క రెవెన్యూ డివిజన్‌కు మూడు టీమ్‌ల చొప్పున మూడు రెవెన్యూ డివిజన్లకు 9 టీమ్‌లను ఎంపిక చేయా లన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు పిఎస్ సురేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీంబాషా, స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

యువ ఉత్సవ్‌లో పాల్గొనాలి

జిల్లా యువ ఉత్సవ్‌లో పాల్గొనాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ యువతకు సూచించారు ఈ మేరకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్ నందు యువజన ఉత్సవ పోస్టర్ కలెక్టర్ ఆవిష్కరించారు. యువత జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ పిలుపునిచ్చారు. ఈ పోటీలు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్య ంలో బివిసి ఇంజినీరింగ్ కళాశాల ఈనెల 12వ తేదీ వరకు నిర్వహిస్తారన్నారు. ఈ యువ ఉత్సవ్‌లో (ఇండియా ఏ-2047) అనే అంశంపై స్పీచ్, పెయింటింగ్, కవిత్వం, మొబైల్ ఫొటోగ్రఫీ విభాగాల్లో వ్యక్తిగత పోటీలు, కల్చరల్ ట్రెడిషనల్, ఫోక్(గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ మేళా పోటీల్లో గ్రూప్, వ్యక్తిగత పోటీలు ఉంటాయని అన్నారు. ఈ పోటీల్లో విజేతలకు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి పంపిస్తారన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. జిల్లాలో యువత ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించు కోవాలని అలాగే యువ ఉత్సవ్ లో వీరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఉద్యోగులు పనితీరును మెరుగుపర్చుకోవాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మండలంలోని సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని జిఎస్‌డబ్ల్యు జిల్లా నోడల్ ఆఫీసర్ ఎస్.త్రినాధనాయుడు అన్నారు. ఎంపిడిఒ కార్యాల యంలో శుక్రవారం ఎంపిడిఒ, పిఆర్‌సి రాజ్‌కుమార్ అధ్యక్షతన సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హౌస్ హెూల్డ్ సర్వేల్లో జిల్లాలోనే మండలం వెను కబడి ఉండడం పట్ల త్రినాధనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు చేయాల్సిన పనిని సకాలంలో చేయకపోవడం వల్ల ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందక ప్రభు త్వానికి చెడ్డ పేరు వస్తుందని, పనితీరును మెరుగుపరచుకోవాలని హెచ్చరించారు. ఉద్యోగులు మూమెంట్ రిజిస్టర్ విధిగా అమలు చేయాలన్నారు. మండలంలోని 17 సచివాలయాల పనితీరు వెనుకబడి ఉండడానికి గల కారణాలను కోఆర్డినేటర్ త్రినాధనాయుడు ఉద్యోగులతో ముఖాముఖీ సమీక్ష నిర్వహించారు. ఇకపై అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఎంపిడిఒ కార్యాలయ పరిపాలనాధికారి ఎంఎల్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిఎస్‌డబ్ల్యూ జిల్లా కోఆర్డినేటర్ త్రినాధనాయుడు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధకు అందరూ కృషి చేయాలని ప్రముఖులు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అమలాపురం: స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ కె.కాశీ విశ్వేశ్వరరావు, ఐసి డిఎస్ పీడీ ఎం.ఝాన్సీరాణి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపేట:** అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట సెంటర్, పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి, భాస్కరరావు, బీర ఇస్సాక్, నల్ల రమణ, వాసంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిడిఒ భీమారావు, వైస్ ఎంపిపి చినబాబు, ఎంపిటిసి సభ్యులు గుత్తుల శ్రీరామ్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** భారతదేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలని డిసిసి అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నగరం బిఎస్ఎన్ మూర్తి రోడ్డులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి నిర్వహించారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. తమ హక్కులు కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ, కొండేటి స్టాలిన్ బాబు, వేగి రామకృష్ణ, బల్ల కీర్తిరైన, నెల్లి బోస్, కె.చినబాబు, బొంతు గంగాజలం,సాక రాజు, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** : నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో గొలకోటి దొరబాబు, గొల్లపల్లి గోపి, కాశి రామచంద్రారావు, దొమ్మేటి రమణ కుమార్, సాగిరాజు సూరిబాబు రాజు, మెండి కమల కుడిపూడి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. పోలమ్మ చెరువు బుద్ధ పార్కు అవరణలో ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం(ఎస్-16) మండల శాఖా అధ్యక్షుడు మట్టా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాశి జగ్జీవన్ రామ్, జనిపల్లి సత్యనారాయణ, వెంకటా చారి, బాలకష్ణ, ఆశీర్వాదం, ఎన్ శ్రీనివాస్, కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు. నగర పంచాయతి కార్యాలయం నందు కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. **ఉప్పలగుప్తం :** ఎస్.యానాంలో జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, ఉప్పలగుప్తంలో సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చల్లపల్లి అంబేద్కర్‌నగర్ లో అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కపిలేశ్వరపురం:** కాలేరులో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మత్తాల మధుసూదనరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేదల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. నేటి ప్రజాస్వామ్యానికి అసలైన నిర్వచనం భారత రాజ్యాంగం అని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగం మనకు అందించిన బహుమతి అని కొనియాడారు. న్యాయవాది కొండేపూడి భరత కుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ఆయన పనిచేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డిఎస్ఎస్.శర్మ, చిన్నం వీర్రెడ్డి, పి.సత్యనారాయణ. న్యాయవాదులు ఎన్ వీరభద్రరావు, ఎసిబిఎస్‌కె.కుమార్‌స్వామి, కెవివి. సత్య నారాయణ, కె.రాహుల్, వినకోటి చంద్రరావు ,సూరంపూడి గంగాధరం, సూరంపూడి సత్య నారాయణ, శెట్టి రామ్మూర్తి, చోడే జాన్‌రత్నం, కె.అబ్రహం, పెద్దిరెడ్డి శ్రీనివాసు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని మెయిన్ రోడ్ లోను, ద్రాక్షారమ పరిసర ప్రాంతాల్లో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. **ఆలమూరు :** స్థానిక బార్ అసోసియేషన్లో న్యాయవాదులు ఆధ్వర్యంలోను, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ సరోజినీ కుమారి ఆధ్వర్యంలోను అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు కార్యక్రమంలో న్యాయవాదులు విత్తనాల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, నరసింహమూర్తి, కప్పల సునీల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ విశ్వ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ పద్మ, సమతా చైర్మన్ యేసు రాజు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు :** అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మలికిపురం పూలే అంబేద్కర్ భవనములో ఎస్‌పి వెల్ఫేర్ అసోసియేషన్, బహుజన సమన్వయ సమాఖ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ లు రాపాక వరప్రసాద రావు, గొల్లపల్లి సూర్యారావు, బహుజన సమన్వయ సమాఖ్య అధ్యక్షుడు గెడ్డం తులసి భాస్కరరావు, రాష్ట్ర మార్కోఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు ,బహుజన నాయకులు బత్తుల లక్ష్మణరావు, గుబ్బల బాబ్జి తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ దళిత నాయకులు కోనాల అంబేద్కర్ పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని రమాబాయి మహిళా సంఘం,జై భీమ్ త్రి సంఘ సమైక్య సంఘం, అమ్మా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ తాడేపల్లి నాగమణి, మాజీ సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి సభ్యులు సాక ప్రసన్నకుమార్, ఎంపిటిసి సభ్యులు గూటం తిమోతీ ప్రకాష్ రావు, పంచాయతీ సభ్యులు కోనాల రాజ్‌కుమార్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రపురం బార్ అసోసియేషన్ హాల్లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

అంబేద్కర్ విగ్రహానికి కొత్తపేట ఎంఎల్ఎ బండారు నివాళి

నగరంలో అంబేద్కర్ విగ్రహానికి డిసిసి అధ్యక్షులు కొండేటి నివాళి

అంబేద్కర్ చిత్రపటం వద్ద ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు నివాళి

రావులపాలెంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకుల నివాళి

కార్టూ'నిజం'



అనధికార లేఔట్లపై కఠిన చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

టౌన్ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా లేఔట్లు వేసినా, ప్లాన్ అప్రూవల్ లేకుండా నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ హెచ్చరించారు. నగర పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్‌బాబు అధ్యక్షతన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం హౌస్ నిర్వహించారు. ఈ ఫోరం నుద్దేశించి కమిషనర్ రవివర్మ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసినా, ప్లాన్ అప్రూవల్ లేకుండా నిర్మాణాలు చేపట్టినా మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. నగర వాసులు టౌన్ ప్లానింగ్ నిబంధనలు పాటించి లేఔట్లు నిర్మాణాలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లేఔట్లకు ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించ బడవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయాల టౌన్ ప్లానింగ్ ఆఫ్ రెగ్యులేషన్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్స్-టీచర్స్ మీట్ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - అల్లవరం

కోడూరుపాడు హైస్కూల్లో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ, ఆహ్వానాల తయారీ, ఇతర ఏర్పాట్లపై ఎంపిడిఒ బి.కృష్ణ మోహన్ సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిచాలని , ఎన్నికల కోడ్ పాటించాలని సూచించారు. స్కూల్ ఆవరణ లో శానిటేషన్ చూడాలని కార్యదర్శిని ఆదేశించారు. ఈ సంద్భంగా విద్యార్థులు తయారు చేసిన ఆహ్వాన పత్రం, బొకేలు పరిశీలించి విద్యార్ధులను అభినందించారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శి ప్రసాద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల రక్తదానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో రామచం ద్రపురం, కొమరిపాలెం హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు ఉద్యోగులు 20 మంది రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ తొగరు మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత బ్యాంకు ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రక్తదాన అవసరాన్ని గుర్తించాలన్నారు. అనంతరం రక్తదాతలకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ గవర శ్రీను, మేనేజర్ అజ్జరపు సంతోష్ కుమార్, అనిల్ కుమార్, శ్రీలక్ష్మివిజయభాస్కర్, ఉలిశెట్టి బాబి, పేపకాయల రాంబాబు, రుద్రాచార్యులు బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది డాక్టర్ సునీత, టెక్నీషియన్స్ వాసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న 'హెచ్‌డిఎఫ్‌సి' ఉద్యోగులు

ఆరోగ్య బీమా వర్తింపునకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో సాంఘిక, వెనుకబడిన తరగతులు, రెసిడెన్షియ ల్ పాఠశాలు, చైల్డ్ కేర్ సెంటర్లలో ఉన్న 8,383 మందికి ఐసిఐసిఐ లాం బార్డ్ ఆరోగ్య బీమా వర్తింపజేసేందుకు చర్య లు దాదాపుగా పూర్తి కావచ్చినట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఐసిఐసిఐ లాంబార్డ్ ఆరోగ్య బీమా ప్రతి నిధులతో ఆయన సమావేశం నిర్వహించి విద్యార్థులకు, వసతి గృహ సంక్షేమ అధికా రులకు గుర్తింపు కార్డులు జారీ, ఎంప్యానల్ ఆసుపత్రుల నగదు రహిత ఆన్లైన్ సేవలు, వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో అత్యవసర వైద్య సేవలు అవసరమైన సందర్భంలో సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారులు పడుతున్న ఇబ్బందులు పిల్లల తల్లిదండ్రుల ఆర్థిక స్తోమతను పరిగణనలో తీసుకుని మొదటి గోల్డెన్ అవర్‌లో అత్యవ సర వైద్య సేవలు ఆరోగ్య పరిరక్షణ, అంబులెన్స్ రవాణా సేవలు కూడా అందుబాటుకు ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ ముందుకువచ్చి ందని అన్నారు. ఆ దిశగా ఎం ప్యానల్ ఆసుపత్రులలో నగదు రహిత సేవలు అందించేందుకు ఆన్లైన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లాలో ఉన్న వివిధ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలో చైల్డ్ కేర్ సెంటర్ల నిర్వాహకులతో ఒక వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేసి ఆరోగ్య బీమా సమాచారాన్ని ఎం ప్యానల్ ఆసు పత్రుల వివరాలను ఆసుపత్రుల మ్యాపింగ్, అత్యవసర వైద్య సేవలు తదితర వివరాలను పొంద పరిచాలన్నారు. అత్యవసర సందర్భాల్లో మొదటి గోల్డెన్ అవర్ లో అంబులెన్స్‌కు సమాచారం తెలియజేయడానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అదేవిధంగా ఆసుపత్రుల ఫోన్ నెంబర్లు వైద్యుల, అంబులెన్స్ ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రులకు నగదు రహిత రీయింబర్స్‌మెంట్ ప్రక్రియ నిర్వహణపై సమీక్షించారు. వసతి గృహ సంక్షేమ అధికారులకు విద్యార్థిని విద్యార్థులకు ఎలక్ట్రానిక్ గుర్తింపు కార్డులు జారీకై చర్యలు చేపట్టాలని బ్యాంకర్లకు సూచించారు. ఎం ప్యానల్ ఆసుపత్రుల లో ఈ గుర్తింపు కార్డు చూపి నగదు రహిత వైద్య సేవలు పొంద వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ లాంబార్డ్ ప్రతినిధులు ఎస్.శ్రీనివాసరావు, శ్రవణ్ వెంకటేశ్వర్రావు, స్థానిక ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ చల్లా శ్రీను, రాజమహేంద్రవరం రీజినల్ హెడ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను హెచ్చరించారు. శుక్రవా రం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జిల్లా స్థాయి అధికారులు పిజిఆర్ఎస్ నోడల్ అధి కారులతో సమావేశం నిర్వహించి శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న అర్జీల స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పనితీరు మెరుగుపరుచుకుని రోజువారీగా వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు లాగిన్ ద్వారా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొదటిగా అర్జీ మీ శాఖకు సంబంధించినవి కానిది పరిశీలన చేయాలన్నారు. మీ యొక్క శాఖకు సంబం ధించిన అర్జీలపై ముందుగా అర్జీదారునికి ఫోన్ చేసి క్షేత్రస్థాయిలో విచా రణకు వెళ్లాలని సూచించాలన్నారు. విచారణ అనంతరం సంబంధిత సమస్యకు సూటిగా అత్యంత నాణ్యతతో పరిష్కార మార్గా లు చూపుతూ డిస్పోజల్ పత్రంపై అర్జీదారుని సంతకం తీసుకోవాలని అదేవిధంగా క్షేత్రస్థాయిలో అర్జీదారుల ఫోటో తీసి వెబ్సైట్లో డిస్పోజల్ పత్రంతో పాటు అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులు తమ పరిధిలోనికి వచ్చిన అర్జీల్లో ఐదు అర్జీలను స్వయంగా విచారించి అత్యంత నాణ్య తతో పరిష్కార మార్గాలు చూపుతూ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా చర్య లు తీసుకుంటూ నోడల్ అధి కారులకు అర్జీల పరిష్కారం పట్ల మార్గ నిర్దేశనం చేస్తూ పెండింగ్ కు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమన్వయ లోపాలకు తావు లేకుండా అధికారులు పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు చేపడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం వరకు నిత్యం పర్యవేక్షణ కొన సాగుతుందని కావున ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కేవలం మొ క్కుబడిగా కాకుండా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

నిర్దేశిత నిబంధనలు పాలసీలకు అనుగుణంగా అర్జీదారుడు పూర్తిగా సంతప్తి చెందే స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. అర్జీ పరిష్కరించబడిన పిదప మూడు అంచెల విధానంలో సంతృప్తి స్థాయిలను అర్జీదారునికి ఫోన్ చేసి అడిగి తెలుసుకుంటారన్నారు. వివిధ శాఖల అధికారులు యొక్క అర్జీలపై ప్రత్యేక పోకస్ పెట్టి గడువు లోపలే పూర్తిస్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అర్జీలు విచారణ, పరిష్కారం డిస్పోజల్, అప్లోడింగ్ ప్రక్రియలలో జాప్యాలు జరిగితే ఉపేక్షించేది లేదని మెమోలు జారీ చేస్తూ చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.మదన్మోహన్‌రావు, జిల్లా అధికారులు నోడల్ అధి కారులు డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదిత రులు పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ముమ్మిడివరంలో భవిత చిన్నారులకు స్టీములేటర్ అందజేస్తున్న డాక్టర్ జగన్‌మోహన్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రముఖులు పాల్గొని మాట్లా డుతూ వికలాంగులకు అందరూ అండగా ఉండాలన్నారు. **ముమ్మిడివరం**: వికలాంగులు సంకల్ప బలంతో ప్రయత్నిస్తే, వైకల్యం పరాజయం పొందక తప్పదని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు శుక్రవారం ఎంఇఒ బొజ్జా రమణశ్రీ అధ్యక్షతన అంతర్జాతీయ వికల ంగుల దినోత్సవాన్ని విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేజిస్ట్రేట్ రహంతుల్లా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల్లో కూడా అసాధారణమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానికి గుర్తించి ప్రోత్సహిస్తే వికలాంగులు అద్భుతమైన ఫలితాలను సాధిస్తారని పేర్కొన్నారు. తాను వికలాంగులను చూసి ప్రేరణ పొందడానికి తరచుగా భవిత కేంద్రాన్ని సందర్శిస్తుంటానని తెలిపారు. సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ ఎంవివి.సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 22 భవిత కేంద్రాల ద్వారా వికలాంగలకు సమగ్ర శిక్షా ద్వారా అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. అనంతరం ప్రత్యేక అతిథిగా విచ్చేసి, భవిత విద్యార్థుల ఫిజియో థెరపీకి ఉపయుక్తంగా ఉండే స్టీములేటర్‌ను జనత హాస్పిటల్ అధినేత, పట్టణ ప్రముఖ వైద్యుడు జగన్ మోహన్ చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్షా సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, ఎఎంఒ పి.రాంబాబు, ఎంపిడిఒ టిఎస్.వెంకటచార్య, ఇంజినీరింగ్ విభాగం ఎఇ సుబ్బరాజు, బార్ ప్రెసిడెంట్ దాసరి సత్యనారాయణ, ఎంఇఒ-2 ఆర్.ఉదయ భాస్కరరావు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు ,భవిత పాఠశాల సిబ్బంది, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** రామచంద్రపురం పట్టణంలో గల భవిత కేంద్రం లో వికలాంగుల దినోత్సవం నిర్వహించారు .. ఎంఇఒ నాగేశ్వరి, వెటర్నరీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జె.జయలక్ష్మి,. ఐడిఎస్ఎస్ టీచర్ వాణి, . ఐఆర్‌టిలు నాగమణి, ఎంవి.బాబు తదితరులు పాల్గొన్నారు. **పి.గన్నవరం:** పి.గన్నవరం భవిత కేంద్రంలో హెచ్ఎం డిఎస్‌వి.ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు కోన హెలీన, చింతా వీరభద్రానందం పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేయగా టి.స్వామి నాయుడు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ రాధిక రాణి, ఐఇడిఎస్ఎస్ పి.సత్యనారాయణ, ఐఇఆర్ టిఎన్.ప్రియాంక, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంపిడిఒ డిఎల్ఎస్.శర్మ సమక్షంలో ఎంఇఒ నల్లమిల్లి కొండారెడ్డి, ఎంఇఒ-2 కొయ్యన తిరుమల రావు ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా వికలాంగుల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వికలాంగులకు ప్రభు త్వం ఇస్తున్న పథకాలు కోసం వివరించారు. టి.కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో ఉన్న స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోతుల వెంకట రమణ మాట్లాడుతూ భవిత సెంటర్ లో పనిచేస్తున్న ఐఇఆర్‌పి టీచర్స్‌జి.రవివర్మ, కుమారి, ఎస్.పావని వికలాంగల విద్యాబోధన కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వికలాంగుల విద్యకు ఖర్చు చేస్తున్న విధానంగురించి వివరించారు. కార్యక్రమంలో మండల సిఆర్ఎంటిలు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యత

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

అభివృద్ధి, స ంక్షేమానికే ఎన్‌డిఎ ప్రభు త్వం ప్రాధాన్యం ఇస్తుందని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సఖినేటిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉపయోగకరమైన పనులకు ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలికి చెందిన ఇంద్రజాలికుడు శ్యామ్ జాదూగర్ తనయుడు యువజన వార్డు గ్రహీత ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ 50 మంది పేదలకు శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా శ్యామ్ జాదూగర్ విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి వివిధ ప్రాంతాలలో అన్నదానం, వస్త్ర దానం, విద్యాదానం వంటి వంద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న పలువురు అరెస్ట్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం, గొల్లప్రోలు

ఎస్.యానాంలో పేకాట శిబిరంపై శు క్రవారం ఎస్ఐ సిహెచ్,రాజేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.32,690 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చే స్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

గొల్లప్రోలు చెందుర్తిలో పేకాడుతున్న నలుగురిని అరెస్ట్ చేసి రూ.42 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో అమ్మిరాజు, గోవిందు సిబ్బంది పాల్గొన్నారు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ముమ్మిడివరం, కోటనందూరు

ఒక వ్యక్తి ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు స్వాధీనం వేసుకున్నారు. వివరాలు ఇవి.. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మహిపాల చెరువుకు చెందిన కాళ్లకూరి రాంబాబు తన ఇంట్లో పది బస్తాల పిడిఎస్ బియ్యం నిల్వ చేసినట్లు పక్కా సమాచారం రావడంతో దాడి చేసి ఆ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ మేరకు రాంబాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు.

కోటనందూరు తుని రూరల్ కొలిమేరులో 25 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్టు సివిల్ సప్లై అధికారి రాజు, తుని రూరల్ ఎస్ఐ కృష్ణమాచార్యులు తెలిపారు. గ్రామ సరిహద్దులోని కోళ్ల ఫారంలో దాచిపెట్టిన 500 బియ్యం మూటలను గుర్తించారు. ఈ తనిఖీల్లో విఆర్‌ఒలు శివరామకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి ముమ్మిడివరం

పోక్సో కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తు శుక్రవారం ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా ఒక ప్రకటనలో తెలిపారు. పి.గన్నవరం మండలం నాగుల్లంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు(ఎంటిఎస్)గా పిండి శ్రీనివాస్ పనిచేస్తున్నాడు. ఈ నెల 4న పాఠశాలలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లుగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉపాధ్యాయుడి శ్రీనివాస్‌పై పోక్సో కేసు నమోదైంది. ఈ మేరకు ఎంఇఒ ఇచ్చిన నివేదిక మేరకు ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు డిఇఒ తెలిపారు.

ఎరువుల దుకాణాలపై కేసు

ప్రజాశక్తి-శంఖవరం

మండల కేంద్రంలో నిబంధనలు పాటించని రెండు ఎరువుల దుకాణాలపై కేసులు నమోదు అయ్యాయి. శుక్రవారం రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎం.స్నేహిత ఆధ్వర్యాన విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులు రెండు విత్తనాల షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఇందు ఆగ్రో ఏజెన్సీలో తనిఖీ చేయగా, రిజిస్టర్ ప్రకారం ఉన్న నిల్వలకు వ్యత్యాసాన్ని గుర్తించారు. దీంతో షాపు యజమానిపై 6-ఎ కేసు నమోదు చేశారు. సుమారు రూ.1,34,213 విలువైన 11.020 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. పారామెక్స్ క్రిమిసంహారక ప్యాకేజీలపై యూనిట్ విక్రయ ధర లేనందున శివచెమ్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్‌పై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో అధికారులు వెంకట నాగ రాజు, నవీన్ కుమార్, వీరబాబు, కిషోర్ పాల్గొన్నారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సూరంపాలెంలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. ఈ దాడులకు సంబంధించి ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు చిట్టిబాబు, ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో వ్యక్తి మృతి

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం దూబచర్ల వద్ద 16 నెంబరు జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి నల్లజర్ల ఎస్ఐ సోమరాజు తెలిపిన వివరాల మేరకు అనంతపురం నుంచి రాజమ హేంద్రవరానికి దానిమ్మకాయల లోడుతో బొలెరో వ్యాన్ బయలు దేరింది. దూబచర్ల వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. రోడ్డు అవతలి వైపున కొవ్వూరు నుంచి ఏలూరు వైపు వెళుతున్న ఇసుక లారీని ఢీకొంది. వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.ా మరో ప్రమాదంలో లారీను కారు వెనుక నుండి ఢీకొట్టడంతో కారులోని ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాల య్యాయి. వీరిని ఏలూరు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసులు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

నేడు పత్తిగొందిలో అంబేద్కర్ నాటకం

ప్రజాశక్తి-తాళ్లరేవు

పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో కెవిఎస్ కన్వెన్షన్‌లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై శనివారం 'సంఘం శరణం గచ్ఛామి నృత్య కళారూప నాటకం ప్రదర్శించనున్నట్లు ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ తెలిపారు. సాయం త్రం 6 గంటలకు కళారూప నాటకం ప్రారంభమ వుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధి కారులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

రెవెన్యూ సదస్సులు వాయిదా

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలంలో 6 తేదీ నుంచి జరగాల్సిన రెవెన్యూ సదస్సులు ఎన్నికల కోడ్ ఉన్నందున వాయిదా పడ్డాయని తహశీల్దార్ ఎం.మెరికమ్మ తెలిపారు. ఈ సదస్సులు ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరుగుతాయ్యని తెలిపారు. 10న దారవరం, 11న బ్రాహ్మణగూడెం, 12న ఎస్.ముప్పవరం, 13న ఊనగట్ల, 16న చిక్కాల, 17న చాగల్లు, 18న నేలటూరు, 19న మల్లవరం, 20న మార్కొండపాడు, 21న కలవలపల్లి, 23న నందిగం పాడు గ్రామాల్లో సదస్సులు జరుగుతాయన్నారు.

క్విజ్ పోటీలతో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి - అమలాపురం

క్విజ్‌పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మక, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని జెసి టి.నిషాంతి అన్నారు. క్విజ్ పోటీలు చిన్ననాటి నుండే పోటీతత్వాన్ని అలవర్చి నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించేందుకు మార్గనిర్దేశం చేస్తాయని ఆమె అన్నారు. రిలయన్స్ ధీరూభాయి అంబానీ క్విజ్ పోటీలు2024 ద్వారా 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలను ఆమె శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు ప్రారంభించారు. జెసి మాట్లాడుతూ 2010 నుంచి రిలయన్స్ సంస్థ వ్యవస్థాపకులు ధీరుభాయి అంబా నీ పుట్టిన రోజు పురస్కరించుకుని విద్యార్థు ల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. రిలయన్స్ రిలయన్స్ సంస్థ సిఎస్ఆర్‌హెడ్ పి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా సంస్థ ధీరూబాయి అంబానీ పేరిట క్విజ్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వీరందరికి తొలుతగా రాత పరీక్ష నిర్వహించి తద్వారా టీములను ఎంపిక చేశారన్నారు. వీరితో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. జిల్లాలోని 120 ఉన్నత పాఠశాల నుండి ఒక్కొక్క పాఠశాలకు నలుగురు చొప్పున 480 మంది వచ్చి ఈ క్విజ్ పోటీల్లో పాల్గొనగా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో విజేతలకు ల్యాప్‌ట్యాప్‌లను , రన్నర్స్ ట్యాబ్‌లు, ఊబలంక, దంగేరు, మామిడి కుదురు, సిరిపల్లి ఇందుపల్లి పాఠశాలలకు చెందిన 10 మంది విద్యార్థుల సైకిళ్లను ప్రోత్సాహక బహుమతులుగా అందించారు. ప్రయివేటు విభాగంలో భాగంగా విన్నర్స్ గా నిలిచిన ఆదిత్య టాలెంట్ స్కూల్ గొల్లగూడెం విద్యార్థులు అక్షరు, రోహిత్ లాప్టాప్‌లను, రన్నర్స్ గా నిలిచిన నక్షత్ర స్కూల్ మెర్లపాలెం విద్యార్థులు పూజ్యశ్రీ రామకృష్ణారెడ్డిలకు ట్యాబ్, సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్ కొత్తపేట, సివి రామన్ పబ్లిక్ స్కూల్, అమ లాపురం, వేగాదేవి ఇంగ్లిష్ మీడియం స్కూల్ అమలాపురం, భాష్యం స్కూల్ ముమ్మిడివరం లకు చెందిన పదిమంది విద్యార్థులకు సైకిళ్లను డిఇఒ షేక్ సలీం బాషా అందజేశారు. క్విజ్ మాస్టర్ ఏ జీకే మూర్తి రిలయన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-కడియం

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి సాధించొచ్చని, అలాగే సంపూర్ణ ఆరోగ్యం పొందొచ్చని జిల్లా అధికారి బి.తాతారావు అన్నారు. కడియం మండలం మాధవరాయుడుపాలెంలో ఉండమట్ల వెంకట రామారావు, కొండేపూడి రత్నరాజులకు చెందిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఉభయ గోదావరి జిల్లాల సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడారు. రైతులు అధిక మోతాదులో ఎరువులు, క్రిమిసంహారక మందులు పిచి కారీని నియం త్రించాలన్నారు. వాటి వల్ల దిగుబడులు తగ్గి నేల పాడవుతుం దన్నారు. రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ పద్ధతి ద్వారా రైతులు అధిక దిగుబడులు పొందడంతో పాటుగా భూసారాన్ని పెంచి ప్రకృతిని కాపాడొచ్చన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు

ప్రజాశక్తి - కొత్తపేట

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కూటమి ప్రభు త్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని టిడిపి నాయకులు అన్నారు. శు క్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా ఆదాని గ్రూపుతో ఒప్పందాలు చేసుకోవడం వలన రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడింది అన్నారు. అప్పట్లో రూ 1.90 లభించే యూనిట్ విద్యుత్ రూ. 2.49 కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజలపై జగన్ ప్రభుత్వం పెద్ద భారం మోపింది... ఇప్పుడు ప్రభుత్వం ఆ భారాన్ని ఎలా మోయాలా అని ఆలోచన చేస్తుండగా, విద్యుత్ చార్జీలు పెంచేస్తున్నారు అంటూ జగన్ సంస్థలు గగ్గోలు పెడుతున్నాయన్నారు. సమావేశంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, కొత్తపేట నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్, కొత్తపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ, వీధి విజయ భాస్కరరావు, పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగరలో శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయం వద్ద యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఇఒ రాంబాబు రెడ్డి ,ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు . మండల కేంద్రమైన కపిలేశ్వరపురం ఏటి గట్టి వద్ద కొలువైయున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక గ్రామస్తులు పాల్గొన్నారు.

పాస్ పోర్టు పడిపోయినది

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన కుంపట్ల ఆనంద రావు గారి కుమారుడు చిరు సత్య శ్రీహరి శ్రీరామ్ అను నేను **ది.20-08-2024** సం॥రం॥ తేదీన నా పాసుకోర్టును **నెం.L6553972** తీసుకుని కొత్తపేట సెంటరులో పాస్ పోర్టు ఆన్లైన్ చేయించుటకు జిరాక్సు తీయించి ఇంటికి వెళ్ళుచున్న సమయంలో నా పాస్ పోర్ట్ ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది. నా పాస్ పోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

కుంపట్ల చిరు సత్య శ్రీ హరి శ్రీరామ్
కొత్తపేట గ్రామం కొత్తపేట మండలం
డా॥బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9493955371

మహాగర్జన జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - రావులపాలెం

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దళిత జెఎసి నాయకులు

గుంటూరు లో ఈనెల 15 నిర్వహించే మాలల మహా సింహగర్జన సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ జెఎసి పిలుపు నిచ్చారు. మండల పరిధి ఈతకోటలో నియోజ కవర్గ మాల జెఎసి ఆధ్వర్యంలో అంబేద్కర్ గ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రావులపాలెంలో జెఎసి నాయకులు చిక్కాల సత్యప్రసాద్, కోనాల అంబేద్కర్, జక్కల అరుణ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జెఎసి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఆందోళనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మాలల భారీ బహిరంగ సభలో పాల్గొనాలన్నారు. జిల్లా మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గం నలుమూలల నుంచి మాలలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో మాల అధిక సంఖ్యలో మాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వర్గీకరణ పేరుతో రాజకీయ పార్టీల కుట్ర

అయినవిల్లి: ఎస్‌సి వర్గీకరణ పేరుతో దళితుల మధ్య చిచ్చు పెట్టి విభజించి పాలించాలని రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.రత్నాకర్ అన్నారు. మాగం గ్రామంలో రాక్స్ జాతీయ ఉపాధ్యక్షులు కొంకి వెంకట్రావు ఆధ్వర్యంలో ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక జనసమీకరణలో భాగంగా గ్రామ సర్పంచ్ కాశీ వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రత్నాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులందరినీ ఏకంచేసి రాజ్యాధికారం సాధించడమే నా లక్ష్యం అని త్వరలో 10 లక్షల మందితో మాలల సమావేశం ఏర్పాటు చేస్తానని ఆ సమావేశానికి మీరందరూ రావడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దళిత నాయకులు బి.రామచంద్ర రావు, న్యాయవాది వారా లక్ష్మీనరసింహారామ్, ఎంపిటిసి సభ్యులు గుత్రాల రాంబాబ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఆర్యాపురం, సత్యనారాయణస్వామి గుడి వీధి, లంక అప్పారావు భవన్, డోర్ నెం. 12-22-60రు **(లేటు) లంక అప్పారావు గారి కుమారుడు లంక శ్రీనివాస చక్రవర్తి గారు** యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా-

మా క్లయింటు చోడిశెట్టి రాంబాబు గారు **ది. 31-12-2016 సం॥రం** తేదీని **బొమ్మాళి శ్రీనివాసరావు** గారి వల్ల శ్రీ రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం **దస్తావేజు నెం. 71/2017రుగా** రిజిష్టరు కాబడిన స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవరాఫ్ అటార్నీ రీత్యా క్రయం పొందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొందగోరియుండగా, సదరు **చోడిశెట్టి రాంబాబు** గారు షెడ్యూలు ఆస్తి వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో కలదనిన్నీ మరియు నిర్వివాద నిష్పేచీ ఆస్తి అనిన్నీ మా క్లయింటు తెలియజేసినారు. కాగా షెడ్యూలు ఆస్తికి సంబంధించిన **లింకు క్రయ దస్తావేజు నెం. 1663/2016రు** దస్తావేజు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గ మధ్యమంలో దివి. 26-08-2024వ తేదీన రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ వద్ద పోయినందున ది. 30-08-2024 సం॥రం తేదీని ఆంధ్రజ్యోతి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ నందున్నూ పేపర్ పబ్లికేషన్ ప్రచురించి, సదరు దస్తావేజు పోయినట్లుగా రాజమహేంద్రవరం అర్బన్ 2వ పట్టణపు పోలీస్ స్టేషన్ వారి నుండి నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్‌న్నూ దివి. 31-08-2024వ తేదీన పొందియున్నారు. కావున దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ ఏవిధమైన లావాదేవీలు / క్లయిములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో మాకు తెలియజేయవలెను. లేని యెడల ఏవిధమైన లావాదేవీలు / క్లయిములు లేవని భావించబడును. ఏడు రోజుల తరువాత వచ్చు క్లయిములు మా క్లయింటును బైండు చేయవు.

__షెడ్యూలు:__ తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరి దర్మిలా కోరుకొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన, కోరుకొండ మండలం, కాపవరం గ్రామపంచాయతీకి చెందిన కాపవరం గ్రామం తాలూకు జిరాయితీ మెరక రి.స. నెం. 357/2రు పూరా య. 0.94ట్లున్నూ, రి.స. నెం. 382/1రు పూరా య. 3.89ట్లున్నూ వెరశి రెండు నెంబర్లు తాలూకు య. 4.83 ట్లు భూమిని 'శ్రీరామాంజనేయ టౌన్‌షిప్' అను పేరుతో లే-అవుట్ చేయించి ది రీజనల్ డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, రాజమండ్రి వారిచే C.No. 1755/2013/ R1, L.P. No. 120/2013/R రుగా అప్రూవ్డ్ చేయించిన ప్లాను దాఖలా ప్లాటులలో ప్లాటు నెం. 34రు చ॥గ॥ 337.33లుకు హద్దులు, కొలతలు.

తూర్పు: ఇతరుల తాలూకు స్థలం - అ. 74.1లు. **దక్షిణం:** అ. 33-0లు వెడల్పు గల లే-అవుట్ రోడ్డు - అ. 62.0లు. **పడమర:** ప్లాట్ నెం. 35 స్థలం - అ. 66.0లు. **ఉత్తరం:** ప్లాట్ నెం. 37 స్థలం - అ. 30.0లు. *ఈ హద్దుల మధ్య చ॥గ॥ 337.33లు = 282.04 చ॥మీ॥ అందలి సర్వం ఈజ్‌మెంటు హక్కులతో సహా.*

__నా క్లయింటు లంక శ్రీనివాస చక్రవర్తి, సెల్: 92478 64848__

అల్లంకి రఘురామ్, అడ్వకేట్
రాజమహేంద్రవరం — డో.నెం. 28-4-23, జాంపేట, పెద్దవీధి
ది.06-12-24 — రాజమహేంద్రవరం - 533103, సెల్: 92474 65589

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY
COLLEGE OF SPECIAL EDUCATION
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannayya University)
Uma Manovikas Nagar, Vakalapudi, KAKINADA - 533 005.
Ph.No.0884-3560844, 9491220349, 9440119828

ADMISSION B.ED.SE(ID) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (ID) Course under Management Quota & Spot Admission for the year 2024-25.
College Status : Non-Minority
Intake : 30

College Vacancy Position
Category A Left over Seats (Spot) : 6 + 3 (EWS)
Category B Management Quota : 7

Eligibility: Bachelor Degree or P.G. with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet-2024.
Photo Copies: SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the College Office by personally between 10 AM to 4 PM on or before 13-12-2024.

- S.P. Reddy, Executive Director and Correspondent

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P.No. 37/2024

Between:-
Dangeti Veera Rama AnjaneyuluS/o Dangeti Venkateswararo, A.C.Gardens Rajahmundry. District: EastGodavari
...Petitioner

And

1. G Rama KrishnaS/o Not known, Age.46 years, High School Road, Peravaram, Atreyapuram Mnadal
2. Mallavarapu Veeravenakata Satyanarayana, S/o veerabadram, D.No 3-5, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
3. Mallavarapu Durga Prasad, S/o Veerabadram, D.No 3-5, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
4. Midde Srinivas, S/o not Known, Age.47 years, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
5. Sadanala Srinivas, S/o Suryanarayana, Vadapalli, Atreyapuram Mandal
6. Challa Krishna, S/o Not Known,Age.56 years, Moddurlanka, Kovvur Mandal,
7. Matta Rama Krishna, Ugipalem, Velicheru, Kovvur Mandal,
8. Vijay, S/o Not Known, Age.45, Mestri, SC Colony, Peravaram,
9. Subbarao, S/o not Known, Age.45 years, Maddurlanka,Kovvur mandal,
10. GRK Oil Mill, Opp Sivalaym Peravaram,
11. Tickle Flood Technologies Pvt., Ltd., Danvaipet, Gandhipuram, Rajmahendravaram.
12. Murali Krishna Agencies, V. Ravikuma, D.No. 8/398, Vedireswaram Road, Ravulapalem.
13. Surya Agencies, Near Krishna Residency, Ravulapalem.
14. Simhadri Steels, & Cement, Ground NM Complex, D.No. 11-95, Aditrya Nagar, NH 16, Morampudi Centre, Rajahmundry
15. Vijay Trader, Srinivas, D.No. 4-460/2, Navabharat Nagar, Bommuru, Rajahmundry,
16. Sri Chowdary Agencies, V. Sudhakar, D.No. 80-1-4/3, Ward No. 29, Near White House, AVA Road, Rajahmundry
17. Vijaya Iron Company, D.No. 7-18-35, Bandaru Vaari Street, Near ICICI Bank, Tyagaraj Nagar, Rajahmundry.
18. Meera Traders, D.No. 79-2-9/3, Mandavalli Street, Beside SBI Bank, Tilak Road, Rajahmundry
19. Godavari Steels, Mullapudi Srinivas, D.No. 7-35, Samisrigudem, NIdadhavolu, West Goavari,
20. Thandrangi Rajesh, S/o Not Known, D.No. 10-164, Balaji Nagar, Venkatapuram Panchayati, Chataparru Road, Eluru,
21. Matta Ramesh, S/o Not Known Age.34years, Peravaram.
22. N Durga Rao, S/o not known, Peravaram,
23. Bombay Tailors, Pecheti Umamaheswararo, S/o Suryanarayana, D.No. 3-240/4, Mogatadakala Veedhi, Peravaram, Atreyapuram.
24. Anantha Lakshmi, W/o Apparao, D.No. 2-50, Venkannababu Gudi Veedhi, Atreyapuram, East Godavari. Yerravaram.
25. Burugupalli Suresh Kumar, S/o Narasimhamurthy, Age.45 years D.No. 3-169, Sivalayam Road, Peravaram, Atreyapuram.
26. Nekuri Chantibabu, Age.56 years S/o Nekuri Chittayya, D.No. 3-159, Indiranagar, Konkuduru, Bikkavolu Mandal.
27. Ramesh, @Cittila ramesh, So not known, Peravaram, Near Rai venkateswara rao House, Peravaram.
28. Dangeti Ramu, S/oNot Known Age.43 years, Opp Seet Shop, Peravaram.
29. Gopi, S/o Not known, Age.42 years, Maddurlanka, Kovvur Mandal
30. Annamanedi Pattabhi Ramayya, S/o Paparao, D.No. 16-162, Lakshmi Janardahn colony,, Dowlaiswaram,
31. Sridhar, S/o Not known, Opp Caton pet raod, Dowlaiswaram
32. Vemula Veeraju, S/o Not known Opp Canara bank, Rajvaram, Atreyapuram Manal,
33. Parvathi parmesh Cement shop, Opp HDFC Bank, Vemagiri, Kadiyam mandal,
...Respondents

పై గ్రంథములో పిటీషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంటుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది. **10-12-2024** తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ **10.30** ని॥లకు హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

రాజమండ్రి — **D.Md.అఫ్తాబ్**
05-12-2024 — అడ్వకేట్, రాజమండ్రి